بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

# హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఖుత్బా జుమా సారాంశము – ఫ్రంక్‌ఫోర్ట్ – జర్మని

దిః 20.06.2014 నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరము హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

జర్మనిలో ప్రయాణించినందున గత రెండు జుమాలను నేను జర్మనిలో చదివించితిని. జూన్ 6వ ఖుత్బాలో ఖిలాఫత్ విదేయత, ఖిలాఫత్ విశ్వసనీయత శీర్షికన జర్మని కొరకే కాదు మొత్తం ప్రపంచానికి ఇచ్చియుంటిని. జర్మని పరిస్థితుల వలన అక్కడి పలు ఉదాహరణలు ఇచ్చియుంటిని. ప్రపంచవ్యాప్త అహ్మదీయులు స్పందించి, తక్షణమే ఖిలాఫత్ సంపూర్ణ విధేయత, పూర్తి విశ్వసనీయతను బహిర్గతపరచి నందుకు నాకు సంతోషము కలిగినది. ప్రత్యేకముగా మనలోని కొందరు పలు మార్గదర్శకాలపై తాత్పర్యములు వెదుకుదురు. ఇక ముందు ఇన్షాఅల్లాహ్ అలా జరగదని కొందరు ప్రస్తావించిరి.

శ్రద్ధ వహించవలెనని చెప్పగానే తక్షణమే శ్రద్ధ వహింతురు. ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాపించిన జమాఅత్ మాధర్యము. ఈ విధేయత, విశ్వసనీయతలో అహ్మదీయులందరిని అల్లాహ్ పెంపొందించుగాక! సాధారణముగా జల్సా (బహిరంగ సభ) తర్వాత జల్సా గురించి మాట్లాడుతాను. అలాగే ఇప్పుడు నేను ఈ ప్రయాణము గురించి మాట్లాడుతాను. అహ్మదియేతరులు, ముస్లిమేతరులతో కూడ మన జల్సా అలంకరణ పెరుగును. అహ్మదీయులు ఇంత ఆర్భాటము చేయుదురు వీరి జల్సా ఎట్లుండునని చూచుటకు వారు వచ్చెదరు. ఈ జల్సా సమయములో అహ్మదీయుల ఆచరణ ఎట్లుండును. వీరు ఏమందురు? నీతివాక్యలు పలికినచో వారి ఆచరణ అందుకనుగుణముగా వుంటుందా ? లేదా ? ప్రాపించికుల వలె కేవలం ఒక సమూహము, ఒక సమావేశము, అల్లరి, అలంకరేణా? ఇదొక ఆశ్చర్యకర వాతావరణం, ప్రాపంచిక జాతర, సంతలతో దీనిని పోల్చలేమని వారు చూచినప్పుడు అందురు. ముస్లిమేతరుల అతిథులకు ఇస్లాం అందమైన బోధన తెలుపు, ఇస్లాం గురించి సందేహాలు, అనుమానాల నివృత్తికి ఇది కారణమగును. స్వచ్ఛమైన ఇస్లాం అహ్మదియ్య గురించి ఎంతో కొంత పరిచయము పొందిన వారు జల్సా వాతావరణము, కార్యక్రమాలను స్వయముగా తమ కనులతో చూచి బైఅత్ చేయుటకు సిద్ధమై, బైఅత్ చేసిపోవుదురు. లేదా కొంత కాలము తర్వాత అహ్మదియ్య వైపు హృదయములు ఆకర్షితమయ్యేంత వరకు ప్రభావితమగుదురు. ఒక రకంగా ఈ జల్సా ఇస్లాం గురించి సదాభిప్రాయములు కలిగించడంతో పాటు ప్రచారమునకు కూడ ఒక సాధనమగును.

జర్మని జల్సా కూడ ఈ విషయములకు వేదికైనది. అల్లాహ్ ఏ విధముగా తన ఆశ్చర్యకర సహాకారము అందిచుచున్నాడో తెలియుటకు ముస్లిమేతరుల అభిప్రాయాలను ముందుగా తెలిపెదను. ఎందుకనగా హృదయములు అల్లాహ్ దయతోనే ఆకర్షితమగును. జల్సయే కాదు జమాఅత్ తరపున అతిథులను ఆహ్వానించి నిర్వహించబడు ప్రతి ఫంక్షన్ జమాఅత్ పరిచయమునకు పెద్ద కారణమగును. ఇస్లాం అందమైన బోధనను తెలుపు, ప్రచార మైదానాలను తెరుచుటకు ప్రతి ఫంక్షన్ ఉపయోగపడును. జర్మని ప్రయాణములో

మస్జిదుల శంకుస్థాపన, ప్రారంభోత్సవమునకు కూడ అవకాశము లభించెను. ఇటుల కూడ ఇస్లాం అందమైన బోధన ప్రజలపై స్పష్టమైనది. ఇటువంటి ఇస్లాం మా ముందు ఎన్నడు ప్రవేశపెట్టబడలేదని వారు అభిప్రాయపడిరి. పత్రికల ప్రచురణతో కొన్ని మిలియన్ మందికి సందేశమందినది. జల్సకు వచ్చిన ముస్లిమేతరుల అభిప్రాయాలను నేను ముందుగా తెలిపెదను. అల్లాహ్ దయ వలన జర్మని జల్సలో వివిధ పొరుగు దేశాల వారు చెప్పుకోదగ్గ సంఖ్యలో హాజరైరి. ఫ్రాన్స్, బెల్జియమ్ నుండి నూతనంగా బైఅత్ చేసిన, ప్రచారము పొందుచున్న మిత్రులతో పాటు ఇస్టోనియా, క్రరోషియా, లథోవీనా, సలోవీనా, రూమానియా, హంగ్రి, మౌంటినెగ్రో, బోసిన్యా, రష్యా దేశాలు కోసోవో, అల్బానియా, బల్గారియా, మెసిడోనియా బృందములు వచ్చినవి. ఇందులో పిల్లలు, పురుషులు, స్త్రీలు ప్రచారము పొందుచున్న మిత్రులు, ముస్లిమేతరులు కూడ యుండిరి.

మెసిడోనియా నుండి ఈ సారి 55 మందితో కూడిన బృందం వచ్చినది. వీరిలో 28 మంది క్రైస్తవ మిత్రులుండిరి. 10 అహ్మదియేతర ముస్లిములు, 17 మంది అహ్మదీయులుండిరి. ఇటులనే 82 మందితో కూడిన బృందము బల్గారియా నుండి సుదీర్ఘ ప్రయాణము చేసి వచ్చినది. ఈ బృందాలతో కలిసితిని. జల్స ఆధ్యాత్మిక వాతావరణముతో వారు అధికంగా ప్రభావితమైరి. ఒక స్పష్టమైన మార్పు వచ్చెను. వారు నిస్సంకోచంగా ప్రకటించిరి కూడ. సేవ, జమాఅత్, అతిథి భావాలను ఎంతో కొనియాడిరి. మెసిడోనియా నుండి 55 మందితో కూడిన బృందము రెండు వేల కి॥ మీ॥ ప్రయాణము చేసి వచ్చెను. ఈ బృందములో 28 మంది క్రైస్తవ మిత్రులుండిరి. 10 అహ్మదియేతర ముస్లిములు, 17 మంది అహ్మదీయులు, ఇద్దరు పాత్రికేయులు, కెమెరా మేన్ యుండిరి. కార్యక్రమాలను రికార్డింగ్ చేసిరి. తిరిగి పోయిన తర్వాత తమ టి.విలో ప్రసారము చేస్తామని చెప్పిరి. ఈ బృందములోని 9 మంది జల్స చివరి రోజున బైఅత్ చేసిరి.

Nikolcho Goshevski నామము గల ప్రభుత్వ కార్యాలయములో ఉద్యోగి అయిన ఒక అతిథి ఇట్లనిరి. మతమును తెలుసుకొను, మతము గురించి ఆలోచించుటకు నా ఈ ప్రయాణము ఉపయోగపడినది. జల్స కార్యక్రమాలు నన్ను ఎంతగానో ప్రభావితము చేసినవి. నా గురించి వారిట్లనిరి. ఇస్లాం గురించి నా అభిప్రాయాలను వారి ప్రసంగాలు మార్చి వేసినవి. ఇంతకు ముందు ఇస్లాంను ఒక రాడికల్, ఉగ్రవాదమును ప్రోత్సహించు ధర్మముగా చూసేవాడిని. ఇప్పుడు నేను నా పాత అభిప్రాయాలను మార్చుకున్నాను. ఇస్లాం శాంతియుత ధర్మము.

మెసిడోనియా నుండే వచ్చిన మరో అతిథి అదే కలయిక సందర్భమున ఇట్లనిరి. వారు నాకొక ప్రతిపాదన సూచించిరి. తన ప్రతిపాదనను తెలుపుచు అన్ని ధర్మములు ప్రేమపై ఏకము కావలెనని అనిరి. ఇటువంటి కార్యక్రమము జరిగినచో నా సమాధానము వారు చెప్పిరి. మేము ఇంతకు ముందే ఇందుకు కృషి చేయుచున్నాము. వరల్డ్ హాల్‌లో జరిగిన విషయమును వారికి చెప్పగా చాలా ప్రభావితమైరి.

అల్బానియా నుండి 21 మందితో కూడిన బృందము వచ్చెను. వారిలో 10 మంది అహ్మదియేతరులు కాగా 11 మంది అహ్మదీయులుండిరి. సుదీర్ఘ కాలము సైన్యములో పని చేసిన ఒక సైనికుడు ఇట్లనెను. ఇటువంటి క్రమ శిక్షణను నేను ప్రపంచములో ఎక్కడా చూడలేదు. జమాఅత్ సభ్యులలో ఉచిత సేవా భావము ఒక ఆనందకర అనుభవము. చిన్న చిన్న పిల్లలు కూడ అతిథులకు నీరందించి ఆనంద పడుచుండిరి.

రూమానియా నుండి వచ్చిన బృందములో ఒక సీరియన్ హసీనుల్ హాఫిజ్ కూడ యుండిరి. చాలా కాలము నుండి రూమానియాలో వుంటున్నారు. జల్సలో పాల్గొనగా తమ ఒక ముబల్లిఘ్‌తో ఇట్లనిరి. ఖలీఫతుల్ మసీహ్‌ని మనము దూరము నుండి చూగడలమా లేదా దగ్గరి నుండి చూడగలమా! కాదు

కలిసే అవకాశము కలుగునని చెప్పినప్పుడు వారికి నమ్మకము కలుగలేదు. ముబల్లిఘ్ గారిట్లనిరి. జల్స మొదటి రోజు నుండే వారు ఖలీఫాను అభిమానింతునని అనడం మొదలు పెట్టిరి. మొత్తం ఇస్లాం ప్రపంచమునకు ఒక్క ఖలీఫతుల్ ముస్లిమీన్ వున్నచో ముస్లిముల సమస్యలన్ని పరిష్కారమగునని పదే పదే అనిరి. ఎందుకనగా ఖలీఫాయె మనకు సత్పథము చూపగలడు. కలిసే సమయములో కూడ వారీ విషయము చెప్పిరి. ఖలీఫా ఎన్నిక ఎలా జరుగుతందని మన ముబల్లిఘ్‌తో వారడిగిరి. ఖిలాఫత్ గురించి, ఖిలాఫతె రాషిదహ్ ఎట్లు ఎన్నుకోబడెను. ఇప్పుడు కూడ అలాగే జరుగును. ఓటు వేసేవారిని అల్లాహ్ తన అధీనములో తీసుకొని రహస్య దైవవాణి ద్వారా ఏకము చేయునని చెప్పబడెను. రహస్య దైవవాణి, దైవాధీనము వారికి అర్థము కాలేదు. కాని సాయంత్రం కాగానే నా ఈ సమస్య పరిష్కారమైనదని వారనిరి. హుజూర్ మహిళలతో ప్రసంగించి తిరిగి వచ్చుచున్నప్పుడు జుహ్ర్ నమాజ్ కొరకు ప్రజలు వరుసలలో నిలబడి యుండగా నేను కూడ నిలబడి యుంటిని. నా పై ఖలీఫా చూపు పడగానే తనంతట తానే నా హస్తము సలామ్ కొరకు పైకి లేచినది. ఇది నా అధీనములో లేని విషయము. కనుక దైవాధీనము, రహస్య దైవవాణి ముడి పరిష్కారమైనది. ఎంత పెద్ద వ్యక్తి అయినను నేను హస్తము పైకి లేపి సలాం చేసే అలవాటు నాకు లేదని కూడ వారనిరి. కాని ఇప్పుడు నాతో జరిగినది. ఇది దైవాధీనము, నా వశములో లేని విషయము.

చాలా వరకు ఒప్పుకొనిరి. ఇంకొంచెం ఆలోచించి జమాఅత్‌లో చేరుతానని నాతో కూడ చెప్పిరి.

లేథువీనియా యూనివర్సిటి నుండి ముగ్గురు అతిథులు వచ్చిరి. ఒక విద్యార్థి ఇట్లనెను. ఇస్లాం గురించి అతి తక్కువ అవగాహన లేదా వ్యతిరేక ఆలోచనలు గల పశ్చిమ విశ్లేషకుల కొరకు ఈ జల్స చాలా లాభదాయకమైనది. ఈ జల్స వారి పరిమిత ఆలోచనను విశాలము చేయును. మీరు చాలా భావార్థకమైన ఆలోచనలు కలిగిన వారు. ప్రతి క్షణం మీ ముఖము ఆనందము చిరునవ్వుతో వుండును. నాతో కలిసినప్పుడే వారిపై మంచి ప్రభావము పడెను.

మరొక అతిథి DominiK గారిట్లనిరి. వర్తమాన ఖలీఫా గారి ప్రసంగముతో మా అవగాహన పెరిగినది. జమాఅత్ గురించి కొంచెం తెలిసియుండెను. కాని ఖలీఫా గారి ప్రసంగము విన్న తర్వాత క్రొత్త విషయములు తెలిసినవి. మరొక అతిథి ఇట్లనిరి. సామరస్యము, సమానత్వము బోధనను మీరు ప్రవేశపెట్టిరి. ఇది అత్యద్భుతమైన బోధన. ఇది జర్మన్ చట్టానికనుగుణంగా యున్నది. యూనివర్సిటిలో నాతో ఒక అహ్మదీ చదువుకుంటున్నాడు. ఇతర ముస్లిములు, అహ్మదీయుల మధ్య చాలా వ్యత్యాసమున్నదని అతని ఆచరణతో తెలియును.

ఈ ఆచరణీయ వ్యత్యాసమును ప్రతి దశ, ప్రతి సమాజములో చూపించవలెను. ప్రచారమునకు ఇదొక గొప్ప మార్గము. అతని ఆచరణ ఉదాహరణలపై ప్రజల చూపు గలదని ప్రతి అహ్మది గుర్తుంచుకోవలెను. ఒక జర్మన్ ఇట్లనిరి. ఖలీఫా ప్రసంగమును నేను వ్రాసినట్లు నాకనిపించింది. ఎందుకనగా వారి ఒక్కొక్క అక్షరము నా హృదయ వేదనగా వుండెను.

ఒక మహిళ ఇట్లనెను. ఖలీఫతుల్ మసీహ్ తన ప్రసంగములో డా॥ మహ్ది అలి గారిని ప్రస్తావించినప్పుడు నేను భరించలేక దు:ఖించడం మొదలు పెట్టితిని. ఈ ఆత్మార్పణ వలన మా సేవా భావములో ఎలాంటి తగ్గుదల రాలేదు. మేము ఈ సేవను కొనసాగిస్తామని మరల ఖలీఫా గారు అన్నప్పుడు నేను నా భావాలను ఆపుకొనుటకు కష్టపడితిని.

శాంతికి చూపబడిన పరిష్కారముతో నేను చాలా ప్రభావితమైతిని. అనగా ప్రపంచములో అందరు పరస్పరం కుల మతాలకతీతంగా ఒకరినొకరు ప్రేమించవలెను. పర్సపరం శత్రుత్వము పెరగకూడదు.

ఈ వేడుక ఎంతో సఫలమైనది. ఈ కార్యక్రమానికి తమ వారిని మాత్రమే ఆహ్వానించక, కేవలం రాజకీయ నాయకులనే ఆహ్వానించక ఇరుగు పొరుగు వారిని కూడ ఆహ్వానించిరి. ఇది ఎంతో మంచి విషయము. నన్నీ విషయము చాలా ప్రభావితము చేసెను. ప్రచార క్రొత్త మార్గాలు తెరుచుకొనును అను సందేశము ఈ మస్జిదుల ప్రారంభోత్సవము సందర్భమున అహ్మదీయులకు ఇవ్వబడును. ఇటువైపు చాలా శ్రద్ధ వహించవలసిన అవసరము గలదు. ఒక ప్రాంతములో మస్జిదు ప్రారంభించినప్పుడు, నిర్మించబడినప్పుడు ఆ ప్రాంత ప్రతి అహ్మదీయుని బాధ్యతలు పెరుగును.

అల్లాహ్ దయతో జర్మని జల్సా మూడవ రోజు బైఅత్ కూడ అయినది. అక్కడ హాజరైన 19 జాతుల నుండి 83 మంది ఇందులో బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి. బైఅత్ చేసిన వారి పలు సంఘటనలు తెలిపెదను.

మరాకిష్ మిత్రుడొకరు ఇట్లనిరి. ఆరు సం॥ల క్రితం అహ్మదియ్యా గురించి పరిచయమైనది. కాని కొన్ని వారాల క్రితం అహ్మదియ్యను వెతుకుచు అహ్మదియ్యా సెంటర్‌కు చేరుకొంటిని. జమాఅత్ మరింత సమాచారము పొంది నమాజులు, జుమా కొరకు రావడం పోవడం ప్రారంభించితిని. జల్సా సాలానా జర్మనికి నేను ఆహ్వానించబడితిని. నేను ఇందులో పాల్గొంటిని. జల్సా వాతావరణము చూసి ఖలీఫాతో ప్రజల అభిమానము, విధేయతను చూసి నిశ్చయముగా ఇదే సత్యుల జమాఅత్ అని నాలో అసాధారణ మార్పు వచ్చెను. కనుక నేను జమాఅత్‌లో చేరుటకు నిర్ణయించుకొని బైఅత్ చేసినాను.

ఇరాకీయుడైన ఒక మిత్రుడు స్వీడన్ నుండి వచ్చెను. జల్సా ఆధ్యాత్మిక వాతావరణము చూసి నేను చాలా ప్రభావితమైతిని. నేను అన్వేషించుచున్న స్వచ్ఛమైన, నిజమైన జమాఅత్ ఇదే. నా ప్రశ్నలన్నిటికి ఈ జమాఅతే సమాధానము. కనుక వారు జల్సాలో బైఅత్ చేసిరి. ఫ్రాన్స్ నుండి వచ్చి మరొక మిత్రులు ఇట్లనిరి. నేను క్రైస్తవ కుటుంబములో జన్మించితిని. నేను ఏ ధర్మమును ఆచరించను. తల్లిదండ్రులు అన్నందుకు చర్చి వెళ్ళితిని. ముందట హజ్రత్ ఈసా అలైహిస్సలాం విగ్రహము పెట్టబడెను. దేవున్ని ఆరాధాంచాలా లేదా ఈ విగ్రహమును పూజించాలా నాకు అర్థము కాలేదు. ఒక అహ్మదీ మిత్రునితో కలిసినప్పుడు వారు నాకు జమాఅత్ పరిచయము చేయించి, వివరాలు తెలిపిరి. చదువుటకు ఇస్లాం తత్వజ్ఞానము ఇచ్చిరి. జల్సాలో పాల్గొన్నాను. ఇమామ్ జమాఅత్ ప్రసంగము విన్నాను. నా హృదయ స్థితి మారిపోయెను. కావున జల్సా మూడో రోజున బైఅత్ చేసి అహ్మదియ్యా సంస్థలో చేరినాను. వీరు జన్మత: ఫ్రాన్సీయులు.

ఫ్రాన్స్ నుండి వచ్చిన ఒక అహ్మదీ తన పాత సంఘటన అనగా స్వప్నము చెప్పినారు. ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తాలా మరణించే కొంత కాలము ముందు -- ఒకరు అంటున్నట్లు నేను సత్యస్వప్నములో వింటిని. మరల నేనొక యువకున్ని చూచితిని. అతని గురించి ఇతను మీ ఖలీఫా అని అనబడుచుండెను. ఈ సత్యస్వప్నము తర్వాత ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు అస్తమయమైరి. ఖిలాఫత్ ఎన్నిక జరిగిన తర్వాత నాకు ఆ సత్యస్వప్నము గుర్తు వచ్చెను. చిత్రము చూడగా మీరే వుండిరి.

అల్లాహ్ ప్రత్యేక దయను ఈ విషయములు బహిర్గతపరచును. జల్సా, మస్జిదుల ప్రారంభోత్సవము, శంకుస్థాపన వేడుకల సందర్భములో అల్లాహ్ శుభములను మనకు చూపే ఈ విషయమలను చర్చించుకున్నాము. మన ఆత్మ పరిశీలన వైపు శ్రద్ధ వహించే విషయములను కూడ నేనిప్పుడు చెప్పదలచితిని. ఏ విధముగా అల్లాహ్ తన సహాయ, బలపరచు దృశ్యాలను చూపించుచున్నాడో చూచి మనము అల్లాహ్‌కు కృతజ్ఞులుగా వుండవలెను, వుంటున్నాము. మనలో ఎవరైనా ఒకరితో జరిగిన ఒక సంఘటన లేదా దుష్ట

కర్మలు ఈ శుభములను కోల్పోవుటకు కారణమైనవా అని కూడ మనము ఆలోచించవలెను. ఇతరులకు సాధారణంగా విశిష్టతలు కనిపించును. కాని మనకు లోపములు కూడ కనిపించవలెను. మన స్థితులను, మన పనులను ఏ విధముగా మెరుగుపరచవచ్చునో ప్రయత్నించవలెను. ప్రత్యేకంగా పదవిదారులు, వారిలో కూడ జాతీయ కార్యవర్గ పదవిదారులు, కేంద్ర ఉద్యోగులు ఈ పరిశీలన చేసుకోవలెను. శ్రద్ధ వహించవలసిన, తప్పులు, లోపములు గల విషయములు కొన్ని వుండెను. మాలో వున్న లోపములకు క్షమాపణ అని జర్మని అమీర్ గారు నాకు వ్రాసిరి. సం॥ మొత్తం ఈ విషయములను పరిశీలించనిదే కేవలం వ్రాయడంతో ఏమి ప్రయోజనం లేదు. ఆచరణాత్మకముగా సవరించుటకు ప్రయత్నించనిచో ఈ క్షమాపణతో ఒరిగేదేమి లేదు. సవరణకు ఆచరణీయ రీతిలో ప్రయత్నించనప్పుడు క్షమాపణలతో ఎలాంటి లాభము లేదు.

బహుశా మెసిడోనియా నుండి వచ్చిన ఒక పాత్రికేయురాలు మీరు జల్సా ఏర్పాట్లతో సంతృప్తిగా వున్నారా అని నన్ను ప్రశ్నించెను. ఆమె ఉద్దేశమేముండెనో అల్లాహ్‌యే బాగుగా ఎరుగును. పలు లోపముల గురించి సూచించే ఆలోచన కూడ వుండవచ్చును. వంద శాతం సంతృప్తితో వున్నానని నేను అని వుంటే తదుపరి ప్రశ్న అడుగునేమో. ప్రగతి సాధించే జాతులు ఉత్తమమునకు ప్రయత్నించును. పలువురి ప్రశంసలను విని మేము చేయగలగినదంత మేము చేసితిమి, గొప్ప పని చేసినామని మేము అనలేము. ఇలా బాహ్య లోపాలను మేము మరచిపోలేము. వీటిని నిర్లక్ష్యము చేయము, చేయకూడదని నేను అనగా ఆమె మౌనం దాల్చెను.

హుజూరె అన్వర్ ఇంకను ఇట్లనిరి. ఆచరణాత్మకంగా మెరుగుపరచుకొనడం తోనే ఈ లోటును పూరించగలము. కేవలం మాటలతో కాదు. శ్రద్ధ వున్నచో అన్ని చేయవచ్చును. కెనడా జమాఅత్‌లో కూడ ఒక సారి ఇటులనే జరిగెను. వారికి నేను సూచించగా శ్రద్ధ వహించిరి. ఆచరణాత్మకంగా స్పందించిరి. చాలా అద్భుత ఏర్పాట్లున్నవని అక్కడి వారిప్పుడు వ్రాయుచున్నారు. ఎందుకనగా వారు మాట విని దానిని ఆచరించిరి లేదా ఆచరించుటకు పూర్తిగా ప్రయత్నించిరి.

జర్మని వారు కూడ ఈ నియమమును పాటించినచో ఇన్షాఅల్లాహ్ మెరుగయ్యే అవకాశము గలదు. సాధారణ ఉద్యోగులు, జమాఅత్ సభ్యులు భరించలేక వ్రాయుదురు, ఇప్పుడు కూడ వ్రాయుదురు కావచ్చు. కాని జాతీయ స్థాయి పదవిదారులు బయటికి రావలసిన అవసరమున్నదు. వారు బయటికి రావలెను. తమను తాము ఉన్నతిధికారులుగా భావించకూడదు. సేవకులుగా భావించి జమాఅత్ సేవ చేయవలెను. ఇటువంటి భావన తమలో కల్గించుకొనుము. అల్లాహ్ వీరందరిని అనుగ్రహించుగాక! జమాఅత్‌కు లభించుచున్న విజయములను అల్లాహ్ అనుగ్రహముతో జోడించుము. నిరాడంబరత, వినమ్రత అల్లాహ్ కృతజ్ఞతలో మనము ముందుకు వెళ్ళవలెను. పదవిదారులందరిలో ఈ స్ఫూర్తి అల్లాహ్ కలిగించుగాక! మనము ఇంతకు ముందు కంటే ఎక్కువ అల్లాహ్ అనుగ్రహములను పొందువారమగుగాక! (ఆమీన్)

✡✡✡✡✡

*Summary by : Nazarat Nashr-o-Ishat Qadian,*
*Telugu Translation by : Hafiz Syed Rasool Niyaz,*
*Telugu Desk, Ahmadiyya Mohalla, P.O.: Qadian, Dist: Gurdaspur, Pin: 143 516, Punjab*